తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
14 ఆగస్టు 2025
పేజీలు : 10



# అస్తవ్యస్తంగా .. పంచాయతీలు




## పంచాయతీల్లో నిధులు నిల్..

- సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించకపోవడంతో నిలిచిన ఆర్థిక సంఘం నిధులు
- చెత్త ట్రాక్టర్ నిర్వాహనకు ,బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవు
- 15 నెలలుగా పనుల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని పంచాయతీ కార్యదర్శుల ఆవేదన

**నంగునూర్, ఆగస్టు 13 (జనం సాక్షి)**

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మండల జిల్లా పరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను నిలిపి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చే పరిస్థితిలో లేకపోవడంతో గడిచిన 15 నెలలుగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది జిల్లా,మండల,పరిషత్ కార్యాలయాల నిర్వహణ కష్టతరంగా మారింది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి మరి అత్యవసర పనులు చేయిస్తున్నారు. 2024 ఫిబ్రవరితో గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాల పదవీ కాలం పూర్తయ్యింది. వెంటనే ఎన్నికల నిర్వహణ చేపట్టాల్సి

13లో..

ఉండగా కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన పెట్టింది. ఏడాదిన్నర కావస్తున్నా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి అడుగులు పడటం లేదు. ఇక మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల కాల పరిమితి కూడా 2024 జులై 5వ తేదీతో ముగిసింది. దీంతో పరిషత్ ఎన్నికల నిర్వహణ లేకపోవడంతో వాటలోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

### ఆర్థిక సంఘం నిధుల ఖర్చు ఇలా...

స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాల జనాభాను బట్టి ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం ఇచ్చే గ్రాంట్‌ని అందులో కలిపి ఇవ్వాలనే నిబంధన ఉంది. అయితే పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధుల విడుదలని నిలిపి వేసింది. కేంద్రం నుంచి జిల్లాకు వచ్చే మొత్తం నిధుల్లో 5 శాతం జిల్లా పరిషత్‌కు, 10 శాతం మండల పరిషత్‌లకు, 85 శాతం గ్రామ పంచాయతీలకు కేటాయిస్తారు. దీంతో ఆయా పాలక వర్గాల్లోని ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండేది. ఆ వచ్చిన నిధుల్లోనే 6 శాతం కార్యాలయాల నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పంచాయతీల్లో విద్యుత్, నెట్ బిల్లులు, వాహనాల అద్దె చెల్లింపు, ఇతర ఖర్చులకు వినియోగించేవారు. కేంద్రం నిధులు నిలిపివేయడంతో ఇప్పుడు ఈ చెల్లింపులన్నీ నిలిచిపోయాయి.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసర సేవలో పాల్గొనే శాఖల అధికారులకు సెలవులను రద్దు
- విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి
- రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు13(జనంసాక్షి):** వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో ట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 08540- 230201 : 08540-230203,కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాలు, 4 మున్సిపాలిటీల్లో ప్రజలకు 24 గంటలు రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, నీటిపారుదల శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, జిల్లాలో అత్యవసర విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు సెలవులు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే




ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని నీటిపారుదల, రెవెన్యూ, గ్రామపంచాయతీ, పోలీస్, మున్సిపల్ శాఖలను కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ శాఖల వారీగా నిర్వహించాల్సిన విధులు, విధానాలను విడుదల చేశారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, కాలువలు, చెరువులు తదితర జలవనరులలో దిగుటకు, దాటుటకు ప్రయత్నించరాదని కలెక్టర్ ఆదేశించారు.భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసు కుంటూ ప్రజా రక్షణ మిగతా 2లో..

# విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో ఆగస్టు 13 జనంసాక్షి**

విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలని, సహజ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. డిఇఓ తో కలిసి పాఠశాలలో గత ఏడాది పాస్ పర్సంటేజ్‌ను, ఈ ఏడాది విద్యార్థుల పర్ఫామెన్స్ కు సంబంధించిన రిపోర్టులను తెప్పించుకొని పరిశీలన చేసి ఈసారి ఒక్కరు కూడా ఫెయిల్ అవ్వకుండా జాగ్రత్తగా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశా లల్లోని కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించి మిగతా 3లో..



# పంద్రాగస్టు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :**

ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం పరిశీలించారు. రానున్న రెండు రోజులలో బారి వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రెవెన్యూ అధికా రులతో కలిసి తగు ఏర్పాట్లను చేయాలని, పరేడ్ మైదానంలో సాయుధ పోలీసుల కవాతును బాగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. వేడుకలను తిలకించడానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ తెలిపారు. ఎస్పితో పాటు అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ఐ నరసింహ,ఆర్ ఎస్సైలు ఉన్నారు.

# చేపల వేటలో సరదాగా మంత్రి జూపల్లి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 13(జనంసాక్షి):**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రి జూపల్లి తిరుగు ప్రయాణంలో ఉండగా, నాగర్‌కర్నూల్ పట్టణ పురపాలక పరిధిలోని కేసరి సముద్రం వద్ద కొంతమంది యువకులు గాలాలతో కూర్చుని చేపలు పడుతుండటం మంత్రి దృష్టిని ఆకర్షించింది. కాసేపు వాహనం ఆపించి వారివద్దకు వెళ్లి చేపలు పడే విధానం, పట్టిన చేపల పరిమాణం,ఈ కాలంలో చేపల లభ్యత వంటి విషయాల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. ఆ తర్వాత ఆసక్తితో తానే కూడా గాలంతో పాటు వలను కూడా విసిరి నీటిలో వేసి మంత్రి కూడా చేపలు పట్టే ప్రయత్నం చేశారు. ఇది చూసిన యువకులు, అక్కడ ఉన్న స్థానికులు ఆనందంగా హర్షం వ్యక్తం చేశారు. తరువాత మంత్రి జూపల్లి కృష్ణారావు అక్కడే చెరువు కట్టపై చేపలు అమ్ముకుంటున్న వ్యాపారులను కలసి వారి జీవనోపాధి, చేపల ధరలు,మార్కెట్‌లో డిమాండ్, వేట సమయంలో ఎదురయ్యే సమస్యల గురించి చర్చించారు. వ్యాపారులు తమ అనుభవాలు, సవాళ్లు వివరించగా, మంత్రి జూపల్లి వాటిని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంలో స్థానిక ప్రజలతో మమేకమై, సాధారణ జీవనశైలిని అనుభవిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కొంత సమయం గడిపారు.

# ఆనంద్ కుమార్‌ను విమర్శించే స్థాయి బీజేపీ నాయకులకు లేదు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి ఆగస్టు 13(జనం సాక్షి)**

బృంగి ఆనంద్ కుమార్‌ను విమర్శించే స్థాయి బీజేపీ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కల్వకుర్తి బిజెపి పార్టీ నాయకులు కొంతమంది పనిగట్టుకుని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేశారు. దీనిని ఖండిస్తూ బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్‌ని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ నాయకులు చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంత వరకు కరెక్ట్ అని అన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం డబ్బులు ఉంటే చాలా ప్రజల సమస్యలు ఏనాడైనా పట్టించుకున్నావా వార్డు మెంబర్ కూడా కానీ నువ్వు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తారా వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగిందని మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయంలో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్,వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు,,చిన్న, రవి,చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి,సోఫీ, ఆరిఫ్, దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.



# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**రాజాపూర్, ఆగస్టు 13(జనంసాక్షి) :** రాజాపూర్ షా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూతురు ప్రశాంతి వివాహ వేడుకలో బుధవారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, వారితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్లకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు జిల్లాలోని గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08540- 230201, 08540-230203, నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# మా పాఠశాల ఉపాధ్యాయుని డిప్యూటేషన్ రద్దు చెయ్యండి

**- మండల విద్యాధికారికి విన్నతి**

**మక్తల్, ఆగస్టు 13 (జనంసాక్షి)**

మాధ్వార్.గ్రామ (ఎంపీపీఎస్) పాఠశాలల్లో గతా కొంతకాలంగా డిప్యూటేషన్ సమస్య గత సం ఒక ఉపాధ్యాయుని డిప్యూటేషన్‌పై పంపినందున విద్యార్థులకు చాలా నష్ట జరిగింది. మా పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల 116, బీద విద్యార్థులకు నష్టం జరగ కుండా ప్రభుత్వ నియమాల ప్రకారం మా పాఠశాలకు కేటాయించిన నలుగురు ఉపాధ్యాయులును ఎట్టి పరిస్థితిలోనూ కదిలించవద్దు. డిప్యూటేషన్ చేసిన రవీందర్ రెడ్డిని కూడా డిప్యూటేషన్ రద్దు చేసి మా పాఠశాలకు పంప గలరని మనవి. ఈ కార్యక్రమానికి కర్ని శ్రీనివాస్ ఆర్ ఎంపీ, రామకృష్ణ, బాలరాజు, కర్ని బాలరాజ్, గుడిసె రాజు, కర్ని హుస్సేన్, పేట అంజప్ప తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ

**ఉర్కొండ ఆగస్టు 13, (జనం సాక్షి)**

మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అవ్వారి మహేష్ తన సేవా గుణాన్ని చాటుకొని పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన తండ్రి అవ్వారి వెంకటేశం జ్ఞాపకార్థం 70 మంది విద్యార్థులకు టై బెల్ట్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవ్వారి మహేష్‌ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, శ్రీలత, ఝాన్సీ రాణి, షిరిన్ బేగం, మాజీ ఎంపిటిసి వెంకటేష్, గాజుల హరికిషన్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బూట్ల పంపిణీ

**- రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ రత్నకుమారి**

**- విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి**

**- జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రావుల గిరిధర్**



**గోపాల్ పేట్, ఆగస్ట్ 13 (జనం సాక్షి)**

మండలంలోని పోల్కేపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బూట్ల (షూ) పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ రత్న కుమారి మంద తిరుపతి రెడ్డి విద్యార్థులకు దాదాపుగా 80 వేల రూపా యలు విలువైన బూట్లను విద్యార్థులకు ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు నేర్పించిన పాఠాలను నేర్చుకొని జీవితంలో మంచి స్థానంలో నిలబడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట ఎస్ ఐ నరేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరాచారి, పాఠశా ల ఉపాధ్యాయ బృందం శంకర్, నాగేంద్రం, శ్రీమతి కవిత, స్వామి, తేజేశ్వర్, రాజశేఖర్, సునీత, ఈశ్వర్ పీఈటి పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

## బీసీ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన



**రాజాపూర్, ఆగస్టు 13(జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్న అంశంపై బీసీ జాగృతి సేన, రాజాపూర్ మండలంలోని, బీసీ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఉంటుందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, బీసీ జాగృతియేన జిల్లా నాయకులు, రాజాపూర్ మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేనే కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పెంపుకు సహకరిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి జాగృతి సేన కార్మిక విభాగం అధ్యక్షులు సురభి విజయకుమార్, బీసీ నాయకులు, నరహరి, ఏఎంసీ డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, సింగల్ విండో డైరెక్టర్ తక్కెన పల్లి రాజు, మాజీ వార్డ్ మెంబర్ పోలెమోని లింగం, సున్నపు శ్రీనివాస్, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు అల్లె మల్లేష్, ప్రశాంత్, రాజేష్, జంగయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దాతలుగా మారిన ఉపాధ్యాయులు

అభినందించిన ఎంఈవో యాదవరెడ్డి

50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు అందించిన ఉపాధ్యాయులు




సిద్దిపేట, ఆగస్టు 13 (జనం సాక్షి)

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులే దాతలుగా మారి విద్యార్థుల అవసరాలను తీర్చడం అభినందనీయమని చిన్నకోడూరు మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ మదిర దాసరి వాడ ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో స్పోర్ట్స్ డ్రెస్ లు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో యాదవరెడ్డి మాట్లాడుతూ దాసరి వాడ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వేణు ఉపాధ్యా యులు మాధవి, బాలస్వామి తమ సొంత డబ్బులతో విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నోడల్ అధికారి తిరుపతి మాట్లాడుతూ విద్య ఒక్కటే మనిషిని ఉన్నత స్థానానికి చేరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. పేద విద్యార్థులకు వసతులను కల్పించిన ఉపాధ్యాయులను అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ చైర్మన్ రాజవ్వ, ఉపాధ్యాయులు పద్మారెడ్డి, దేవదాసు, బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి శేఖరానం దచారి, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలి

అందులో వెనుకబడిన విద్యార్థులకు ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. విద్యార్థులకు టైం టేబుల్ ఏర్పాటు చేసి దాని అనుగుణంగా శిక్షణ ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, హెడ్సె ట్‌లు, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదిని సందర్శించి విద్యార్థులకు గణితానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను వేసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పి సహజంగా ఆలోచన పద్ధతిని పెంపొందించుకోవాలని తద్వారా విషయాలను సులు వుగా అర్థం చేసుకోగలమని చెప్పారు. ఉపా ధ్యాయులు కూడా విద్యార్థుల శక్తిసామ ర్థ్యాలను తెలుసుకొని వారి సామర్థ్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే రోజుల్లో 100% పాస్ అయ్యే విధంగా సన్నద్ధత చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న శాంతి కుమార్



జడ్చర్ల, ఆగస్టు 13 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పెద్దగుట్ట శ్రీ రంగనాయక స్వామి శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ బుధవారం శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు పార్టీ ముఖ్య నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కు రఘునందన్, నడిమంటి శ్రీనివాస్, జిట్టా వెంకటేష్ లు స్వామిని దర్శించుకున్నారు. ముందుగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కాల్వ రామిరెడ్డి రాధికా దంపతులు వీరికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో శ్రీ రంగనాయక స్వామికి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. పెద్దగుట్ట రంగనాయక స్వామి దర్శనం ఒక అపూర్వ భాగ్యమని, శ్రావణ మాసంలో ఇలాంటి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని దర్శించడం వల్ల మనసుకు ప్రశాంతత, సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల నాగరాజు, కందూర్ రమేష్, పిల్లి సూర్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, కరాటే రవి, జగదీశ్, రవి ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, దోజర్ శివ, సుధీర్ రెడ్డి, బిజ్జులా అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# మోయ తుమ్మెద వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మార్వో సరిత



నంగునూరు ,ఆగస్టు 13 (జనం సాక్షి)

భారీ వర్షాల నేపథ్యంలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంగునూరు ఎమ్మార్వో సరిత , ఎంపీడీవో లక్ష్మప్ప అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంగునూరు మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్, అక్కెనపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక తహసీల్దార్ జి. సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప కలిసి పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. వాగు పరివాహక ప్రాంతాల్లో ఉండే రైతులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, ప్రయాణికులు, స్థానికులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదా కోసమో, సెల్ఫీల కోసమో వాగులోకి దిగరాదని హెచ్చరించారు. వర్షాల వలన పంట నష్టం, ఆస్తి నష్టం వాటిల్లితే సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ సరిత కోరారు. అనంతరం అక్కెనపల్లి వద్ద చెరువును పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలను వెంటనే ఖాళీ చేసి అందుబాటులో ఉన్న రైతు వేదికలో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం, జూనియర్ అసిస్టెంట్ మహేందర్ తదితరులు ఉన్నారు.

## వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలి

కృష్ణ, ఆగస్టు 13 (జనం సాక్షి):భారీ వర్షాల సూచనల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడీవో విజయ్ లక్ష్మీ ప్రజలకు సూచించారు.అవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావద్దని తెలిపారు.ముఖ్యంగా కృష్ణ నదీ తీర ప్రాంతంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు ఎవరు వెళ్లవద్దని సూచించారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి




కల్వకుర్తి ఆగస్టు 13 (జనం సాక్షి)

కల్వకుర్తి పట్టణంలో బుధవారం నాడు బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్య ంలో తిరంగార్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా తిరంగార్యాలీ కన్వీనర్ ధన్నో జు నరేష్ చారి పాల్గొన్నారు. ఈ సంద ర్భం గా నరేష్ చారి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలోని భారతీయు లందరినీ కులమతాలకు అతీతంగా ఒకే తాటిపై నిలబడేలా సంకల్పం చేశారు. భారతదేశం లోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవే యాలని ప్రతి భారతీయుడు భారతదేశ ఔన్న త్యాన్ని గొప్పతనాన్ని ఈ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మరొక్క సారి తెలుసుకోవాలని దేశ ప్రజలందరూ సంఘటితంగా ఐక్యంగా ఉన్నప్పుడే భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందని దేశ ప్రజలకు సూచించారు. కాబట్టి మనమంతా కూడా భారతీయుల మంతా ఒకటేనని నిరూపిస్తూ ప్రతి ఇంటిపై ఈ వారం రోజులు జాతీయ పథకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నర్సింహా, పాలకుర్ల రవిగౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగివి వేకానంద, కొల్లూరి శ్రీధర్, అభిగౌడ్,నరేష్ గౌడ్, నాపశివ, లక్ష్మి నరసింహా, వాకిటి శ్రీకాంత్, ఏబీవీపీ నాయకులు ప్రశాంత్ యాదవ్,కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## వాగుల ప్రవాహాలు దాటకండి..

**- అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి ఎవరు రాకండి**
**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**మానవపాడు ఆగస్టు 13 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో.. భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకండనీ ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి రాకండని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని.. మానవపాడు మండల కేంద్రంలో ప్రవహిస్తున్న పెద్దవాగును ఆయన పరిశీలించారు. గ్రామాల్లో వాగులు ప్రవహించే చోట ఇరువైపులా భారీగేడ్లు ఏర్పాటు చేయాలని.. పోలీసులు వాగులు వంకలు ప్రవహించే చోటే ఎక్కడ గస్తీలు నిర్వహించాలన్నారు. రాత్రి వేళలో కూడా వర్షాలు కురిసి వాగులు వంకలు పొంగి ప్రమాదం ఉందని. అలా ప్రవహించే చోట సరిహద్దు ఇరువైపు భారీ లైట్లు ఏర్పాటు చేసి వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. మన పోలీసులు గస్తీలు చేసేవాళ్లు రైన్ కోట్స్ ధరించి జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించారు. ఎక్కడ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కూడా తెలియజేశారు. కార్యక్రమంలో సిఐలు టాటా బాబు, రవిబాబు, ఎస్సై చంద్రకాంత్ తదితరులు ఉన్నారు. పోలీస్ సిబ్బంది, మానవ-పాడు యువజన కాంగ్రెస్ నాయకుడు పరమేష్ నాయుడు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**- రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్**

**రేవల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి) :** రేవల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని రేవల్లి మండల తహసిల్దార్ లక్ష్మీదేవికి సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆర్ఐ శంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తా
- మండలంలోని అన్ని గ్రామాలకు తండాలకు బీటీ రోడ్లు వేయిస్తా
- మిడ్జిల్ మండలానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తా : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**మిడ్జిల్ ఆగస్టు 13 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అని అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు నూతనంగా వచ్చిన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే మా ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏ ఒక్క పేద వాడికి రేషన్ కార్డులను అందించలేదు. కానీ రాష్ట్రంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులను అందిస్తామన్నారు. మండలానికి 440 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా 2343 పాత కార్డులలో అడిషన్స్ అయ్యాయి అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న రేషన్ కార్డు రానివారు ఆందోళన చెందకుండా మళ్లీ దరఖాస్తు చేసుకుంటే రేషన్ కార్డులు వచ్చేలా చూస్తామన్నారు. మండలంలోని గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేసి గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి గెలిచిన కొద్ది రోజులలోనే ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేయిస్తానన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మిడ్జిల్ మండలానికి ప్రత్యేక నిధులను తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. నేను గెలిచిన రెండు సంవత్సరాల కాలంలోనే నియోజకవర్గానికి దాదాపు 22 కొత్త 33/ 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లను తీసుకొచ్చానని తెలిపారు. మండలంలోని గ్రామాలకు కొత్తగా డబుల్ బీటీ రోడ్లు మంజూరు అయ్యాయి. రాణి పేట నుండి సింగం దొడ్డి వరకు, వాడియాల గేటు నుండి వేముల మసిగొండ్లపల్లి మీదుగా చెన్నంపల్లి వరకు డబల్ బీటి రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, తాసిల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, నాయకులు రబ్బాని, అల్వాల్ రెడ్డి, గౌస్, వెంకటయ్య, సాయిలు, సంపత్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ , వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పాత ఆహార పద్ధతులు అలవాటు చేసుకోవాలి

**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : బిడిఎంఎచ్ఓ జయ చంద్రమోహన్**

**మాగనూర్ (జనం సాక్షి):**
ప్రజలు పాత ఆహార పద్ధతులను అలవాటు చేసుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని నారాయణపేట జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి వనమహోత్సవం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత వాతావరణం కలుషిత ఆహారం వ్యాయామం యోగా చేయక పోవడం వల్లే ప్రజలు బలహీనంగా తయారు అవుతున్నారని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ పౌష్టిక ఆహారం తీసుకుని యోగాను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్రోజ్ పాషా, సూపర్వైజర్ వెంకటేష్ గౌడ్, ఫార్మసిస్ట్ మున్వర్, పిఎచ్‌సి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**











**వనపర్తి బ్యూరో ఆగస్టు 13 జనంసాక్షి**
విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో ఉన్నత స్థానంలో, లక్ష్యాలను ఎంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఉన్నత విద్యను అందిస్తున్నారని,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం గోపాల్ పేట్ మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి విద్యార్థులకు ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్పీని విద్యార్థిని, విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నా రు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రతమ స్థానం విద్యార్థికి రూ.10,116/-, ద్వితీయ స్థానం విద్యార్థికి రూ.5116/- జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. గోపాలపేట ఎస్సై,నరేష్, గోపాల్ పేట్ మండలం విద్యా శాఖ అధికారి, ప్రభాకర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఈశ్వర చారి. పాఠశాల ఉపాధ్యాయు లు, శంకర్, నాగేంద్రం, కవిత,స్వామి, తెజెశ్వర్ రాజశేఖర్ , సునీత, ఈశ్వర్ శాస్త్రి పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మలు కాల్చడం కాదు అభివృద్ధిపై చర్చకు రావాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 13 జనంసాక్షి**
దిష్టిబొమ్మలు కాల్చడం కాదని, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ చర్చకు రావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్గం శవయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్గం శవయాత్ర కార్యక్రమం చేపట్టగా అకారణంగా అక్రమంగా జిల్లా పోలీసు శాఖ పెద్ద ఎత్తున బిజెపి జిల్లా ఆఫీసుపై దాడి చేసి ఆఫీసుకు తాళం వేసి కార్యకర్తలను చెల్లాచెదురు చేయడాన్ని, నిరసిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి స్థానిక రాజీవ్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ సోమవారం వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దిష్టిబొమ్మకు శవయాత్ర,దగ్గం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి ప్రధానమంత్రిగా 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ ని ప్రతిపక్ష నేతలు అభిమానించడం నచ్చని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ పన్నిన కుట్రలో భాగంగా రాష్ట్ర పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మోదీ, దిష్టిబొమ్మను దహనం చేయడం దేశద్రోహ చర్య కిందికి వస్తుందని, కాంగ్రెస్ నాయకులకు ధైర్యం ఉంటే ఓట్ల చోరీ ఈవీఎం లేదా, వనపర్తి అభివృద్ధి ఏదైనా బహిరంగ చర్చకు రావాలని, వనపర్తి రాజకీయాల్లో శాంతిభద్రతల సమస్యలు నాయకుల మధ్య గ్రూపు తగాదాలు గతంలో లేవని, కానీ నేడు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరిన కొత్త బిచ్చగాళ్లు నాయకుల మధ్య పార్టీల మధ్య తగవులు పెట్టడానికి చూస్తున్నారని విమర్శించారు. దిష్టిబొమ్మల దగ్గం చేయవచ్చు బీజేపీ తలుచుకుంటే ఏమైనా చేయగలదని, హెచ్చరించారు. సోమవారం జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, స్పందించి సాక్షాత్తు ప్రధానమంత్రి దిష్టిబొమ్మకు, జిల్లా కేంద్రంలో అర్థ కిలోమీటర్ పొడవున శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారని, ఆధునిక టెక్నాలజీలో సీసీ కెమెరాల ద్వారా జిల్లా వ్యాప్తంగా జరిగే సంఘటనలను కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించే పోలీసు డిపార్ట్మెంట్ ,జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుండి అత్యంత రద్దీగా ఉండే రాజీవ్ చౌరస్తా వరకు శవయాత్ర నిర్వహిస్తుంటే దానిని ఆపకపోవడం ఇంటెలిజెన్స్ వ్యవస్థ వైఫల్యమేనని, జరిగిన వ్యవహారంపై సుమోటోగా ఎస్.పి విచారణ జరిపించి బాధ్యులపై బాధ్యులను శిక్షించాలని, కాంగ్రెస్ నాయకులపై దేశ ద్రోహం కింద కేసులు పెట్టి జైలుకు పంపించాలన్నారు. లేని పక్షంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్. రామచంద్ర రావు సలహాలు, సూచనలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు న్యాయస్థానాలలో ఫిర్యాదులు చేసి దిష్టిబొమ్మ దగ్గం కేసులో నిందితులకు శిక్షపడే దాక పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, కోశాధికారి భాసెట్టి శీను, మోర్చాల రాష్ట్ర నాయకులు,జ్యోతి రమణ, కదిరే మధు, అలివేలమ్మ, మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ, అధికార ప్రతినిధులు పెద్ది రాజు, గజరాజుల తిరుమలేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, కాటమోని కృష్ణ గౌడ్, డి.నారాయణ, సుబ్రహ్మణ్యం ,జంగం సురేందర్ ,వెంకటేష్ నాయుడు ,పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్, నల్లవతుల అరవింద్, ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్, కోశాధికారి కూన శ్రీకాంత్, కార్యదర్శులు కదమంచి శివ, అశ్విని పవన్, కే చంద్రశేఖర్ గోవింద్, చిన్న రాయుడు, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షుడు అగపోగు చాణిక్య ,మండల రాఘవేందర్, పుష్పక్ యాదవ్, యుగంధర్ సాగర్, సూర్యవంశం శీను, బొడ్డుపల్లి కొండన్న, మహేష్ గౌడ్ ,కత్రావతి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**- విజన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతి రెడ్డి**

**రేవల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన జక్క బచ్చమ్మ భర్త కర్రన్న, అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న నాగపూర్ గ్రామస్తులు విజన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతిరెడ్డి బచ్చమ్మ కుటుంబానికి 10000/– ఆర్థిక సహాయం అందజేశారు. నాగపూర్ గ్రామస్తులు, నాగరాజు బచ్చమ్మ కుమారుడు శంకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీశైలం, రాముడు, కర్రన్న, శంకర్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- 7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**



**పటాన్చెరు ఆగస్టు 13(జనం సాక్షి) :** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# నల్ల చెరువు కట్టకు రంధ్రం

**- ట్రాక్టర్ తో మట్టి పోయిస్తున్న ఏఈ వెంకటయ్య**



**రేవల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి)**
గత ఐదు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తల్పునూర్ గ్రామంలోని నల్ల చెరువు కట్టకు రంధ్రం పడింది. అది చూసినా గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో, మండల ఇరిగేషన్ అధికారి ఏఈ వెంకటయ్య చెరువు దగ్గరకు చేరుకొని గ్రామస్తుల సహకారంతో ట్రాక్టర్లతో మట్టిని నింపి రంధ్రాన్ని పూడ్చి వేశారు. ప్రస్తుతానికి అయితే ఇలాంటి ఇబ్బందులు లేవని ఏఈ తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు



**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పోచారం, పటాన్చెరు సింఫనీ కాలనీల పరిధిలో 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**పటాన్చెరు ఆగస్టు 13(జనం సాక్షి)**
పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం లో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సబ్‌స్టేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పల్లెలు పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంతో చర్చించి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించుకోవడం జరుగుతోందని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లతోపాటు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ట్రాన్స్కో డి ఈ భాస్కరరావు, ఏడి సంజయ్, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, బిక్షపతి, కోడూరు బిక్షపతి, బండి శంకర్, రామచందర్, దుర్గారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయభావ స్ఫూర్తితో ముందుకు కొనసాగాలి

**- చేర్యాల పట్టణంలో భారీ తిరంగా యాత్ర**

**చేర్యాల ఆగస్టు 13 (జనంసాక్షి) :**
బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ సూచన మేరకు బీజేపీ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు, కర్ర తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో బుధవారం చేర్యాల పట్టణంలో భారీ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, బిజెపి వివిధ మోర్చాల సభ్యులు బీజేవైఎం చేర్యాల మండల అధ్యక్షుడు యాసరేణి లక్ష్మీపతి,రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట బాలరాజు కాశెట్టి పాండు,మన్నె సత్య వర్ధన్ ,మడికొండ శ్రీనివాస్ రావు, మాచర్ల ప్రవీణ్ గౌడ్,నిమ్మ మహేందర్ రెడ్డి, పూర్మ సంజీవ రెడ్డి, పోనబోయిన అనిల్ బీజేపీ మండల కార్యదర్శి సత్యనారాయణ, బర్మా శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ముత్యాల శ్రీ నివాస్, కొట్టే చంద్రమౌళి, పంగ సిద్ధులు, కాల కుంట మహేష్, చిన్నమల్ల రాజు, బండకింది అనిల్, చాలా బాలరెడ్డి, బయ్యారపు యాద గిరి, మార్పోయిన మహేష్, గుంటి రాములు బయరవు మహేష్, బండకింది అనిల్, బి.అనిల్, పి.చింటూ, రాజశేఖర్ వివిధ బూత్ ల అధ్యక్షులు, పాల్గొన్నారు.



# స్పందించే మనసు.. సాయపడే చేతులు

## సొంతూరి పాఠశాలకు ఎంతో కొంత సాయం
## 450 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, షూస్ పంపిణీ
## మంత్రి దామోదర్ రాజనర్సింహ అడుగుజాడల్లో ముందుకు
## మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 13 (జనం సాక్షి)** ఆయన... రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్, మునిపల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకుడు, స్పందించే మనసు-సాయపడే చేతులు ఇవన్నీ కలిస్తే ఆయనే... మంతూర్ సుధాకర్ రెడ్డి. సొంతూరిలోని పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలన్న లక్ష్యం వారిది. అందుకు స్వతంత్ర దినోత్సవం దగ్గర పడుతున్నందున ఆగస్టు 15న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రత్యేకంగా కనిపించాలనే ఉద్దేశంతో మునిపల్లి ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చుతో స్పోర్ట్స్ యూని ఫామ్, అలాగే షూస్ బుధవారం విద్యార్థులకు అందజేశారు. రాజకీయాలకతీతంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు చేయూత స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మునిపల్లి ప్రాథమిక పాఠశాల, మునిపల్లి హరిజన వాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ స్వంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్, షూస్ పంపిణీ చేశారు.

**మంత్రి దామోదర్ రాజనర్సింహ అడుగుజాడల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అలాగే యువ నాయకురాలు త్రిష దామోదర్ సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నానని సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనివ్వాలని ఉద్దేశంతో మునిపల్లి పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ షూస్ ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం మునిపల్లి పాఠశాలలే కాకుండా మండలంలోని వివిధ పాఠశాలలకు కూడా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో చదువుల కోసం పిల్లలని ప్రయివేటుకి పంపకుండా అన్ని అర్హతలుగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్న ప్రభుత్వ బడులకి పిల్లలని పంపాలని తెలిపారు. మంత్రి దామోదర రాజనరసింహ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకి ఉచిత విద్యుత్తు తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడులకి కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతుల కల్పిస్తున్నారని, పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు ఆర్థిక భారంతో చితికిపోవద్దని కోరారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో మంత్రి సహకారంతో అతి త్వరలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో అన్ని హంగులతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుపుతూ, పాఠశాలకి సంబంధించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకి స్పోర్ట్స్ యూనిఫామ్, షూ అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు. అనంతరం పాఠశాల తరపున దాతలకి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, మం డల విద్యాధికారి భీమ్ సింగ్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మాధవి, నాగభూషణం, నాయకులు బాలాజీ నర్సింలు, వినాయకుమార్, నవీన్, ప్రశాంత్, భీమన్న, కేదరనాథ్, ప్రభాకర్, ప్రభుదాస్, నరేష్, మహేష్, విఠల్ రెడ్డి, ఎల్లగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణ కుమారి,చంద్రమౌళి, బుష్రా,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## కనుల పండువగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**చేర్యాల ఆగష్టు 13 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకను ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో బుధవారం కనుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారు ఝామునుండే స్వామి వారి మూల విరాటుకు నెయ్యి, పంచామృతా భిషేకం నిర్వహించి, స్వామి వారికి ఎంతో వైభోపేతంగా మహా పంచామృత అభిషేకాలతో పాటు గణపతి హోమం, విశేషపుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించి లక్ష పుష్పార్చన మహా మంగళహారతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపి ంచగా అందరిని ఆలరించాయి. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్ద ప్రసాదలతో పాటు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల మల్టి పర్పస్ పని విధానం రద్దు చెయ్యాలి

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**

**చిలప్ చేడ్,13ఆగస్టు జనంసాక్షి :**

**చిలప్ చేడ్ మండలంలోని గ్రామాలు** అభివృద్ధి చెందాలన, ప్రజలకు రోగాలు రాకుండా చూడాలన గ్రామ పంచాయతీ కార్మికుడి రేకలా కష్టం లేనిదీ సాధ్యం కాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ ప్రశాంత్ కీ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న గ్రామాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు మాత్రం పట్టించు కోకుండా వ్యవహరించడం సిగ్గుచేట్టని మండి పడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేత నాలు ఇవ్వకపోను ఇచ్చే అరకొర వేతనాలు సమ యానికి రాకపోవడంతో అప్పులు చేసి కుటుం బాలను పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అనేక ఇబ్బందులతో బాధపడుతున్న కొత్తగా మల్టీ పర్పస్ విధానం తీసుకొచ్చి కార్మికుల నడివిరుస్తున్నారని ఆయన అన్నారు. వర్షాకాలం మొదలయినప్పటికి కనీసంసౌకర్యాలు గ్లౌజులు, గాం షూస్, మాస్కులు, బెల్లం, సబ్బులు ఇవ్వడం లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్ వచ్చినప్పటినుండి నేటివరకు ఒక జత యూనిఫామ్ బట్టలు ఇవ్వలేదని మండిపడారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బందెల్లీ, ప్రభాకర్, వెంకయ్య, సంజీవులు, గోపాల్, మణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమరులను యాదిలో హక్కులకై పోరాడుదాం

**- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం**

**చేర్యాల ఆగష్టు 13 (జనంసాక్షి) :**

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2 తేదీ నుండి 18 తేది వరకు కొనసా గుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా ఈరోజు చేర్యాల పట్టణం లో పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ బుధవారం అమరుల యాదిలో చైతన్య యాత్ర బైక్ ర్యాలీ స్దానిక గాంధీ చౌరస్తా నుండి చుంచనకోట ఎక్స్ రోడ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివ్వాలర్పించిన అనంతరం కేజీకెఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దీరాములు గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కేజీకెఎస్ హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ జోహార్లు తెలుపుతూ, రాష్ట్ర నాయకులు బొమ్మగాని ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టీఎఫ్ల ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికే హక్కు,ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకున్నట్టు వివరిం చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.4 వేలకు,ఎక్స్ గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని,సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని, చేర్యాల పట్టణం,చేర్యాల రూరల్, మద్దూరు ,కొమురవెల్లి,దుల్మిట్ట మండలా లలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని,



పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బైక్ ర్యాలీలో కేజీకెఎస్ పట్టణ నాయకులు పచ్చిమడ్ల వెంకటయ్య, కేజీకెఎస్ పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఏలికట్టే రాము, బూడిద చందు, నాయ కులు బుడిగే శ్రీనివాసు, పోతుగంటి ప్రసాద్, గుడా ల రాజయ్య, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీహరి, గొట్టిపర్తి రాజు, ఐలయ్య, నర్సింలు, క్రిష్ణ మూర్తి, బాల్ రాజు, బాను చందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం



వనపర్తి బ్యూరో ఆగస్టు 13 (జనంసాక్షి)
మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని, వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ పిలుపునిచ్చారు. నాషా ముక్త్ భారత్ అభియాన్-2025లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్,హాజరై అధికారులు,సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం దుష్ప్ర భావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అబి యాన్ ఎన్ఎంబిఏ అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం 5వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు,ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడీయాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. డగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి : జిల్లా ఎస్పీ యోగేష్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):
మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుప డాలని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై జరుగుతున్న



పోరాటంలో క్రియాశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచా రాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ నరసింహ, ఎస్సై సునీత,ఆర్ ఎస్సై లు శివశంకర్, కృష్ణ చైతన్య, శ్వేత, శిరీష, డి పి ఓ,డి సి ఆర్ బీ,ఎస్ బి, ఐటీ కోర్ స్టాఫ్, ఆర్ముడు రిజర్వు పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం



భూత్పూర్,ఆగష్టు 13(జనంసాక్షి): మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాలమూరు ఐటిఐ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్‌నాశనమవుతుం దన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, టోల్‌ఫ్రీ నెంబర్ 14500 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్ఐ సూచించారు.



## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

కొత్తపల్లి ఆగస్టు 13 (జనం సాక్షి)
కొత్తపల్లి మండలం భూనీడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ .. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, భాస్కర్, హేమలత, సంజీవ్, మల్లేష్, సుల్తానా, మోహన్ రెడ్డి, రాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన పైన సామూహిక ప్రతిజ్ఞ




వనపర్తి టౌన్ ఆగస్టు 13 జనంసాక్షి
వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల, బాలుల పాఠశాలలో మాదక దవ్యాల నిర్మూల నపై సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ సుధారాణి సూపర్నెంట్ ,అరుంధతి,సిబ్బంది భాస్కర్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు సలోమి, సుమ,సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్సు ఆకస్మిక తనిఖీ

అచ్చంపేట ఆగస్టు 13 (జనం సాక్షి):
పట్టణ కేంద్రంలో చిన్న పిల్లల 108 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ శ్రీను ఆకస్మికం గా తనిఖీ చేశారు. అంబులెన్సు లోని వైద్య పరికరాలు, మందులు మరియు సిబ్బంది పని తిరును అయన పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు ఉండే ఈ అంబు లెన్స్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అయన కోరారు. అ వసరమైతే నాగర్ కర్నూల్, అచ్చంపేట నుండి హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు కూడా ఉచితంగా తరలిస్తామని చెప్పారు. సిబ్బంది శివరాజ్, ఇబ్రహీం పాల్గొన్నారు



## పలు శుభకార్యాలలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ఉర్కొండ ఆగస్టు 13, (జనం సాక్షి)
ఊర్కొండ మండలం లోని పలు కార్యక్ర మాల్లో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మరెడ్డి బుధవారం పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఊర్కొండపేట బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాలపురం శ్రీశైలం నూతన గృహప్రవేశం వారి కుమారుల నూతన పుట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్య క్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతి నిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకు లు, మండల నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

మిడ్జిల్ ఆగస్టు 13 (జనం సాక్షి)
మండల కేంద్రంలో బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల ఆంజనే యులు ఆధ్వర్యంలో 150 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల విద్యార్థులచే హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ పతాకం స్వతంత్ర సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలన్నారు. యువత, పిల్లలు, మహిళలు అందరూ దేశభక్తి భావంతో



ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలో స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతి గ్రామం ప్రతి వీధి దేశభక్తి వాతావరణంతో మార్మోగాలని, అందరూ వారి వారి ఇండ్లపై జెండాలు ఎగరవేసి మన జాతీయ ఐక్యతను పెంచాలన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్, బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కావలి నరేందర్, జిల్లా నాయకులు మావిళ్ళ వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు, వాసుదేవ్, నరేష్, శేఖర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బిజెపి మండల కార్యదర్శిలు దేవేందర్, రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు నవీన్, నాయకులు బండారి శివ, శివశంకర్, మల్లేష్, హరీష్, అరవింద్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**నంగునూరు ఆగస్టు 13 (జనం సాక్షి)**

నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో పాలమాకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి తల్లి ఎల్లంకి లక్ష్మి మంగళవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం ఉదయం మహిపాల్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పి, ఎల్లంకి లక్ష్మీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈపరామర్శ కార్యక్రమం మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎద్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య,రాగుల సారయ్య, కొల రమేష్ గౌడ్, లింగం గౌడ్, సంతోష్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం సీజన్లో విద్యుత్ స్తంభాలను తాకవద్దు



**తూప్రాన్ ఆగస్టు 13(జనం సాక్షి):** వచ్చే మూడు రోజులలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడే సూచనల నేపథ్యంలో కరెంటు వైర్లకు దూరంగా ఉండాలని మనోహర్ బాద్ మండల విద్యుత్ ఏ ఈ ఈ రాజ్ కుమార్ తెలిపారు. వినియోగదారులకు సూచన రానున్న 3 రోజుల్లో భారీ వర్షాల నేపథ్యంలో కరెంట్ లైన్లకు దూరంగా ఉండాలని ఎక్కడన్నా తెగి పడిన కరెంట్ తీగలు వుంటే వాటిని తాక వద్దని సంబంధిత అధికారులకు తెలియ చేయాలని చెప్పారు. మండల పరిధిలోని విద్యుత్తు సమస్యల కోసం ఏ.ఈ ని పనిదినములలో ఆఫీసు లో కలగవచ్చు నని, అదే విధంగా అత్యవసరం అయితే ఎఇ నెం. 87124 73363 నంబర్‌కి కాల్ చేయవచ్చని తెలిపారు.

## శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు, ఆగస్టు 13 (జనం సాక్షి)**

నంగునూర్ మండల దిశ రిపోర్టర్ న్యాలమడుగు శ్రీధర్ రెడ్డి తల్లి న్యాలమడుగు లక్ష్మి చిన్నకోడూరు మండలం ఓబులాపూర్ గ్రామం గత ఐదు రోజుల క్రితం ఆగస్టు 8 తేదీ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగింది.ఈ పరామర్శ కార్యక్రమంలో గోవిందారం రవి, అనిల్, తదితరులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చెరువుల తలపిస్తున్న ఎమ్మార్వో కార్యాలయం

**మల్దకల్ ఆగస్టు 13 (జనంసాక్షి)**

జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల తాసిల్దార్ కార్యాలయం చెరువులా తలపిస్తోంది. వర్షం వస్తే కార్యాలయానికి పోవడానికి కూడా ఇబ్బందిగా మారింది. కాలు పెట్టడానికి కూడా స్థలం లేకపోవడంతో నీళ్లలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గేటు ముందు నుండి కార్యాలయం వరకు వర్షపునీలు ఆగడంతో వచ్చిపోయే అధికారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. ఆ గ్రామాల నుండి వచ్చే రైతులు విద్యార్థులు ప్రజలు కార్యాలయ లోపలికి వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడింది. అధికారులు స్పందించి వెంటనే మొరము వేసి నీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం

**జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 13(జనం సాక్షి)**

రానున్న 72 గంటలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో సూచించారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా,సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యా, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. రానున్న 72 గంటల పాటు అవసరం ఉంటేనే ఇళ్ళ నుండి బయటకు రావాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్లింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ. హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా కలెక్టర్ బి.యం. సంతోష్ భరోసా కల్పించారు.

## నారింజ ప్రాజెక్టులోకి ఉధృతంగా చేరుతున్న వరద

**- కర్ణాటకలోని కారంజ ప్రాజెక్టులోకి తరలివెళ్తున్న వరద ఉధృతి**

**- వందలాది ఎకరాల్లోకి చేరిన వరద నీరు**



**న్యాల్ కల్, ఆగస్టు 13, (జనం సాక్షి) :**

జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్ కల్, కోహీర్, జహీరాబాద్, ఝరాసంఘం మండలాల్లో గత కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న అతి భారీ వర్షాలతో నారింజ ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. ప్రధానంగా జహీరాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న అతి భారీ వర్షాలతో.. గత రెండు రోజులుగా వరద ఉధృతి అధికమైంది. ప్రాజెక్టును పరిశీలించిన మండల రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు ఓ గేటును ఎత్తి దిగువ ప్రాంతం కర్ణాటకలోని కారింజ ప్రాజెక్టుకు తరలించారు. అతి వేగంగా, ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు జహీరాబాద్, న్యాల్ కల్ మండలాల పరిధిలో సాగులో ఉన్న వందలాది ఎకరాల పత్తి, పెసర, కంది, చెరకు పంటల్లోకి భారీగా వరద నీరు చేరింది. వందలాది ఎకరాల్లో వరద నీరు చేరడంతో తీవ్రంగా నష్టపోయారు. దాదాపు ఒక టీఎంసీ నీటి నిలువ ఉన్న నారింజ ప్రాజెక్టు నుంచి కర్ణాటకలోని బీదర్ జిల్లా, కారంజ ప్రాజెక్టులోకి ఓ గేటును ఎత్తి వరద నీటిని దిగువ ప్రాంతానికి తరలించారు. భారీగా వరద నీరు దిగువ ప్రాంతానికి తరలి వెళ్లడంతో మరో రెండు, మూడు రోజుల్లోనే కారంజ ప్రాజెక్టులోకి పూర్తిగా వరద నీరు చేరడంతో.. అనంతరం కారంజ ప్రాజెక్టు నుండి తిరిగి సింగూరు ప్రాజెక్టులోకి చేరనుంది. మండలంలోని నారింజ ప్రాజెక్టులో అధికంగా వరద నీరు చేరడంతో జలకళను సంతరించుకొంటోంది. నరేంద్ర ప్రాజెక్టు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరక్కుండా స్థానిక హద్నూర్, జహీరాబాద్ గ్రామీణ పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

## విద్యుత్ ప్రమాదంతో గోవు మృతి

**ఇంట్లో ఉన్న పలువురికి తప్పిన పెను ప్రమాదం**

**న్యాల్ కల్, ఆగస్టు 13, (జనం సాక్షి) :** విద్యుత్ ప్రమాదంతో ఓ గోమాత (ఆవు) మృతి చెందగా.. ఇంట్లో ఉన్న పలువురికి పెను ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత పాడిరైతు దయానంద్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి ఆవరణలోని రేకుల షెడ్డులో ఉన్న గోమాత (ఆవు)కు మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదానికి గురైంది. ఇంట్లోని ఓ ఫ్యాను ఆన్ చేస్తుండగా ఉన్నట్టుండి చిన్నపాటి మంటలు ఏర్పడ్డాయి. ఇంటి పైకప్పు, పశువుల పాక రేకులకు ఎర్తింగ్ తో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన రెండు నిమిషాల్లోనే పశువుల పాకలో ఉన్న గోమాత అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఇంట్లో ఉన్న సంతోషమ్మ, నితానిల్, రాజేష్, నాగేష్ లతో పాటు మరో నలుగురికి విద్యుత్ ప్రమాదం తప్పింది. మృతి చెందిన ఆవు రూ:60 / 70 వేల వరకు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. మృతి చెందిన విషయాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, పశు వైద్యాధికారులకు సమాచారం ఇచ్చారు.



## కంప్యూటర్ సర్టిఫికెట్లు అందజేత



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 13 :** చేర్యాల ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో ఐఎంఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చేర్యాల నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు తమ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడంతో అన్ని పరీక్షలు, ప్రాజెక్టు పనులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ధనుంజయ రెడ్డి, ప్రిన్సిపాల్ సుశీల రెడ్డి చేతుల మీదుగా కంప్యూటర్ సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కంప్యూటర్ నైపుణ్యాలలో ప్రావీణ్యం సాధించి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సొంతం చేసుకుని స్థాయికి చేరుకోవాలని, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తూ అభినందనలు తెలిపారు. నూతన బ్యాచ్ కొరకు అడ్మిషన్లు జరుగుతున్నవి, ఆశ కలిగిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఐ ఫీల్డ్ కమిటీ అధ్యక్షులు టీ.డేవిడ్, సభ్యులు జాన్ బాబు, పీటర్, మోహన్ రెడ్డి, కుమార్, టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో శాశ్వతంగా ఉండేది విద్యే

### ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జీవితంలో డబ్బు, పరపతి ఏదీ శాశ్వతం కాదని, మనం చదివిన చదువే విద్యే శాశ్వతమని నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. డబ్బు వస్తుంది..పోతుందని కానీ నేర్చుకున్న విద్య మాత్రం మనతోనే చివరి దాకా ఉంటుందని ఆమె తెలిపారు.నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులు అన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని కని పెంచిన తల్లిదండ్రులు, చదువు నేర్పించిన గురువులు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకు రావాలని ఆమె సూచించారు. నారాయణపేట, మహబూబ్ నగర్ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరిం చుకుని జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో బుధవారం కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవ అనే అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. నేటి విద్యార్థుల చదువు వల్లే నారాయణపేట ప్రాంతానికి పేరు వస్తుందని, అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపయోగ పడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, కార్యక్ర మానికి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం సంతోషంగా ఉందని చెప్పారు. లైఫ్ స్కిల్, లైఫ్ గైడెన్స్ పై జరిగే ఈ కార్యక్రమానికి చెన్నై, ముంబై, హైదరాబాద్ నుంచి పేరు గాంచిన స్పీకర్లను ఆహ్వానించడంపై నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మనస్తత్వ వేత్త, ప్రొఫెషనల్ కార్పొరేట్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ మల్లేష్ గంటన్నర పాటు చదువు, తల్లిదండ్రులు, పుట్టిన ఊరు, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవ గురించి విద్యార్థులకు చెప్పిన విషయాలు, తెర పై చూపించిన అబ్దుల్ కలాం జీవిత చరిత్ర, వివిధ రంగాల్లో పేరు గాంచిన మహిళా మణుల విజయాల దృశ్యాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారిలో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో చెన్నైకి చెందిన శౌర్య చక్ర అవార్డు గ్రహీత వెంబు శంకర్, ముంబై కి చెందిన ప్రముఖ గాయకుడు సాయిరాం అయ్యర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, నారాయణ పేట సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవ రెడ్డి, మహబూబ్ నగర్ సత్య సాయి సేవా సమితి అధ్యక్షుడు, ఆ సేవా సమితి మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో వీధిలైట్లు వేయించిన కర్రోళ్ల స్వప్న భాస్కర్

- వీధిలైట్ల ఏర్పాటు పట్టించుకోని అధికారులు
- ఆపద ఏదైనా నేనున్నానంటూ ముందుకు వస్తున్నా స్వప్న భాస్కర్



**రేవల్లి, ఆగస్టు 13 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని సామాజిక మాధ్యమాలలో వైరల్ అవ్వడంతో మండల కేంద్రంలో ఉన్న ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. కాలనీవాసులు ఈ సమస్యను సామాజిక కార్యకర్త అయినటువంటి కర్రోళ్ల స్వప్న భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య ఏదైనా సరే నేనున్నానని ముందుకు వస్తూ, గ్రామ సమస్యల పరిష్కారంలో చొరవ చూపిస్తున్న సామాజిక కార్యకర్త కర్రోళ్ళ స్వప్న భాస్కర్ కాలనీలో తిరిగి సమస్యలను చూస్తూ, మానవతా దృక్పథంతో తన సొంత ఖర్చుల తో రామ్ నగర్ కాలనీ లో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కాలనీలో మరి కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు మరమ్మతులు చేయాల్సి ఉంది. వాటిని కూడా త్వరలో పూర్తి చేయిస్తానని సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తానే నేరుగా వచ్చి కాలనీ వాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాం నగర్ కాలనీ వాసులు కర్రోళ్ల స్వప్న భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ పీడీ



**నిజాంపేట్ ఆగస్టు 13 (జనం సాక్షి)** నిజాంపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ పీడీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి చలపతిరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరలో పూర్తి చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంగ్రామ్,పంచాయతీ సెక్రెటరీ లు, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల దోపిడికి వ్యతిరేకంగా ఐక్యం కావాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్



**కొమురవెల్లి ఆగస్టు 13 (జనం సాక్షి)** కార్పొరేట్ల దోపిడికి వ్యతిరేకంగా ఐక్యం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్ పేర్కొన్నారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో బడ కార్పొరేట్ల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి దేశంలో కులాల మధ్యన మతాల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతూ మారణహోమాన్ని సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం మీద వీరికి సహకరిస్తున్న బడా కార్పొరేట్ సంస్థల పైన ప్రజలందరూ ఏకమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద వృత్తి సంఘాల జిల్లా నాయకులు తేలు ఇస్తారి సిఐటియు నాయకులు ఆరుట్ల రవీందర్ తాడూరి భరత్ కుమార్ రైతు సంఘం నాయకులు ఆరుట్ల దయానంద్ ఎండి గోరిమియా గూడెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్





**నంగునూరు, ఆగస్టు 13 (జనం సాక్షి)** నంగునూరు మండలంలోని ముండ్రాయి నుంచి సిద్ధిపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది.విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ సంబంధించిన ఎర్త్ రాడ్స్ కు ఏటువంటి జాలి లేకుండా ఉండడం తో జనావాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## చరవాణిలు .. అందజేత

**పాపన్నపేట,ఆగస్టు 13 (జనంసాక్షి):** ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలిం చబడిన వెంటనే బాధితులు స్థానిక ఠాణా లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన 8 ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసి బుధవారం ఠాణాలో వారికి అందజేశారు.



## బండ్ల బోనాలను విజయవంతం చేయాలి

- 15వ తేదీన బోనాల పండుగ నిర్వహణకు నిర్ణయం

**చేర్యాల ఆగస్టు 13 (జనంసాక్షి) :** సంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని అనుసరించి ప్రతి శ్రావణమాసంలో నిర్వహించే మహంకాళి,పోచమ్మ బండ్లుబోనాలు జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మహంకాళి దేవాలయం చైర్మన్ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ కోరారు. చేర్యాల మున్సిపాలిటీలో ఈ నెల 15వ తేదీ శుక్రవారం రోజున మహంకాళి బోనాలు, బండ్లు తిరుగుడు ఉత్సవం,17 ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సమావేశమైన గ్రామ పెద్దలు, రైతులు, కులసంఘాల సమక్షంలో నిర్ణయించడం జరిగింది. తదనంతరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా అదనపు కలెక్టర్ గారిని, మున్సిపల్ కమిషనర్ కలిసి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు అసౌకర్యం కలగకు ఒడా చూడాలని కోరారు. కమిటీ సభ్యులు, కులసంఘాల పెద్దలు గ్రామ ప్రముఖులు, రైతులు పాల్గొన్నారు.



# పేట జిల్లాలో డిజిటల్ లిటరసీ,కృత్రిమ మేధస్సుపై ప్రత్యేక శిక్షణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సుపై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని మండల రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. కొత్త కార్యక్రమంలోని అన్ని రకాల ఆక్టివిటీస్ చేస్తూ వివరంగా తెలుసుకున్నారు. కార్యక్రమానికి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ విద్యాసాగర్, మండల విద్యాధికారి శ్రీ బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరై, డిజిటల్ నైపుణ్యాలు, కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్‌గా నరేష్, హరిసూదన్, విష్ణు వర్ధన్, రవి కుమార్, శంకర్ సింగ్ తదితరులు శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.పాల్గొన్నవారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యా రంగంలో ఉపయోగించే మార్గాలపై సవివరంగా శిక్షణ అందించబడింది. ఈ శిక్షణ ద్వారా జిల్లాలో డిజిటల్ అవగాహనను పెంపొందించడం, కృత్రిమ మేధస్సు వినియో గాన్ని పాఠశాల స్థాయిలో అమలు చేయడానికి మరింత దారులు తెరుచుకుంటాయని అధికారులు పేర్కొన్నారు.





## సోలార్ విద్యుత్ ప్యానల్ కోసం ప్రభుత్వ భవనాల పరిశీలన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం అయిన ప్రభుత్వ భవనాల పైన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం గురించి, నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్ విద్యుత్ శాఖ ఏఈ సాయినాథ్ నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలను సందర్శించి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కోసం అంచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చాణక్య రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునీత, నసీరుద్దీన్ ,స్థానిక నాయకులు ఎడ్ల రాజు, సౌదం సుధాకర్, స్థానిక పాత్రికేయులు, పంచాయతీ వర్కర్స్ నర్సింహులు, రామచందర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు సస్పెండ్



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 13 (జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని చిన్నధన్వాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పి.రవి చందర్‌ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, పాఠశాల సమయాల్లో మద్యం సేవించడం, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించడం వంటి తీవ్రమైన ఆరోపణలు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు విద్యతో పాటు మంచి విలువలను నేర్పించాల్సిన వారే నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అత్యంత కీలక బాధ్యత ఉపాధ్యాయులదేనని, అలాంటి వారు విధుల్లో నిర్లక్ష్యం, పాఠశా లలో మద్యం సేవించడం విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యా యులు తన వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసి విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తమ విధులను నిర్వర్తించాలేని ఆకాంక్షించారు.

## హర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమం

**- పాల్గొన్న ఎంపీడీవో కృష్ణయ్య**

**ఉర్కొండ ఆగస్టు 13, (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ఈ నెల 15 వరకు ఇందిరా క్రాంతి పథకం వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమం మండల కేంద్రంలో ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉల్లాస్ యాప్‌లో నిరక్ష్యరాస్యులను గుర్తించి నమోదు చేయుట కార్యక్రమాలను విజయవంతం చేయుటకు తీసుకోవలసిన ఆవశ్యకతపై మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, బుక్ కీపర్స్, సిసి లకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఊర్కొండ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జంగయ్య (ఏపీయం),శ్యామల, (మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు), లక్ష్మణ్(ఎంపీఓ), సిసిలు సునీల్ రెడ్డి, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది , మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాగనూరులో ఘనంగా టిఎల్‌ఎం మేళా



**మాగనూర్(జనం సాక్షి)**
మండల కేంద్రములోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో బుధవారం బోధన భ్యసన సామాగ్రి మేళాను (టి.ఎల్ ఎం) ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధన ఉప కరణాలు ఆకట్టుకున్నాయి. తెలుగులో ప్రథమ స్థానంలో కొత్త పల్లి,,ద్వితీయ స్థానంలో మా గనూర్,తృతీయ స్థానంలో మందిపల్లి పాఠశాలలు నిలిచాయి. ఇంగ్లీష్‌లో ఉజ్జెల్లి,కొల్పూర్, వడ్వాట్ పాఠశాలలు నిలిచాయి. గణితంలో అడవి సత్యారం,అమ్మపల్లి, ఒబ్లా పూర్ పాఠశాలలు నిలిచాయి. కాగా ఈవిఎస్‌లో మొదటి బహుమతి, పిఎస్ నేరేడుగం ,రెండవ బహుమతి మాగనూర్, మూడవ బహుమతి కొత్త పల్లి పాఠశాలలు గెలుచుకున్నాయి. ఈ మేళాను ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ మురళీధర్ రెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, కృష్ణ మండల పిఆర్టియు మండల అధ్యక్షులు దండు శేఖర్‌లు సందర్శి ంచారు. ఎచ్‌ఎం రాజేష్, సీనియర్ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, తిరుపతి, బలరాం, తిమ్మన్న, శ్రీనివాసులు ,వినోద్ ,రాజిరెడ్డి వెంకటేష్, నరేష్ గౌడ్, సిఆర్‌పిలు ఎల్లా గౌడ్, కురువ కృష్ణలు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## చేర్యాల మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీ



**చేర్యాల ఆగష్టు 13 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ లీవ్ లెటర్ చెక్ చేశారు. ఓపి రిజిస్టర్ చెక్ చేస్తూ ఎక్కువ ఎలాంటి కేసులు వస్తున్నాయి, ఎంతమంది వస్తారు, అనే విషయాలను ఆరా తీశారు. మెడిసిన్ అందుబాటులో ఉన్నాయా సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ల్యాబ్‌లో చేసే టెస్ట్ లు టీ హబ్ కి పంపించే టెస్ట్‌ల వివరాలను ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్‌కు తెలిపారు. తదనంతరం చేర్యాల మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్కూల్ పైభాగం నుండి స్లాబ్ నుండి నీరు కారుతుందని ఉపాధ్యాయులు తెలుపగా బిల్డింగ్ పైకి ఎక్కి చూసి దాబా పైన పడిన నీళ్లు ఎప్పటికప్పుడు బయటికి వెళ్లే పైపుల వెంబడి పూర్తిగా బ్లాక్ అయిన మూలంగా నీరు కారుతూ స్లాబ్ డ్యామేజ్ అవుతుందని గ్రహించిన కలెక్టర్ ఎప్పుడూ చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చెట్ల ఆకులు దాబాపైకి రాకుండా ట్రిమ్మింగ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థులకు సెలబస్ ఎంతవరకు చెప్పారు అనే విషయాలు అడుగుతూ పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సెలబస్ పూర్తి చేయాలని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.



## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన గాయత్రి రవి

**వనపర్తి బ్యూరో ఆగస్టు 13 జనం సాక్షి :** ఇన్సూరెన్స్ రంగంలోని అన్ని విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఈ నేల 13 నుంచి 18వ వరకు వియత్నం దేశంలో జరిగే అంతర్జాతీయ ఇన్సూరెన్స్ సదస్సుకు,వనపర్తి జిల్లా వాసి ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ గాయత్రి చిగుర్లపల్లి రవి, ఎంపికయ్యారు. ఈ విషయాన్ని డిఆర్‌ఎం విజయ్ చౌదరి డి.ఎస్ ఎం దిలీప్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కిష్టయ్య, సీనియర్ బిజినెస్ మేనేజర్ వెంకట్ రావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,ఇన్సూరెన్స్, వల్ల కలిగే లాభాలను, ప్రజలకు వివరించినందుకు, ఈ అత్యుత్తమ సదస్సుకు ఎంపిక అయ్యారని,వియత్నంలో జరిగే అంతర్జాతీయ ఇన్సూరెన్స్ సదస్సులో ఉత్తమ ఇన్సూరెన్స్ ఏజెంట్ (డైమండ్) అవార్డు అందుకోబోతున్నారని తెలిపారు. రవిని పలువురు అభినందించారు.

### పశువులకు వ్యాధులు సోకకుండా

# ముందస్తు చర్యలు తీసుకోవాలి



- **జిల్లాలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు**
- **మూగజీవాలకు జిల్లాలో 1, లక్ష 42 వేల బ్లూ టంగ్ వ్యాధి వ్యాక్సిన్ పూర్తి**
- **పశువులకు 45,000 ముద్ద చర్మవ్యాధి టీకాలు అందుబాటులో**
- **పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు, వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి**
- **వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిలప్ చేడ్,13ఆగస్టు జనంసాక్షి :**
పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు చిలప్ చేడ్ మండలంలోని బండ పోతంగల్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూగజీవాలకు వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 1,42,000 పశువులకు సంబంధించి బ్లూ టంగ్ వాక్సినేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, ముద్ద చర్మవ్యాధి 45,000 టీకా అందుబాటులో ఉంచుకొని ఈ వ్యాక్సినేషన్ సంబంధించి 80% కార్యక్రమం పూర్తి చేశామని చెప్పారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. అనంతరం పాల ఉత్పత్తిని పెంచే మినరల్ మిక్చర్, క్యాల్షియం ప్యాకెట్స్ పశుగ్రాస విత్తనాలు కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, నర్సాపూర్ ఏడి జనార్ధన్,ఎంపీడీవో ప్రశాంత్, చిట్కుల్ పశు వైద్యాధికారి వినోద్, ఆర్ ఐ సునీల్, వెంకటేశం, ఎంపీఓ తిరుపతి, ఏపీవో శ్యాంకుమార్, పశు వైద్యాధికారులు నాగార్జున పాటిల్, ప్రియాంక, గీతా మాధురి, జెవిఓపి ఆంజనేయులు, ఎల్ఎస్ఏ ఆకుల గట్టయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు విజయ్ కుమార్, సంగారెడ్డి, మానయ్య, సిబ్బంది శంకర్, సతీష్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# కృత్రిమ మేధస్సు డిజిటల్ అక్షరాస్యతపై శిక్షణ





**సంగారెడ్డి, ఆగస్టు 13( జనం సాక్షి)**
కృత్రిమ మేధస్సు డిజిటల్ అక్షరాస్యతపై శిక్షణ నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కత్రిమ మేధస్సు, డిజిటల్ అక్షరాస్యత అందుబాటులో ఉన్న సహాయక అడాప్టివ్ లెర్నింగ్ సాధనాలు 1 నుండి 5 ప్రాథమిక తరగతులకు నైపుణ్యాలను అభివృద్ధి ఫై శిక్షణ కొనసాగింది. శిక్షణలో.. వినడం, మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడం, పద గుర్తింపు, అక్షరాలు, పదాలు, నమూనాలను గుర్తించడం, గణిత భావనలలో విశ్వాసం, పట్టును పెంచడానికి సెషన్‌లను ప్రాక్టీస్ ఇది రాబోయే డిజిటల్ అక్షరాస్యత పాఠ్యాంశాల భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని శిక్షణలో పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శిక్షణను పర్యవేక్షించారు. శిక్షణలో పాల్గొన్నవారు ఏఎంఓ బాలయ్య, డిఆర్టి లు జి. సంతోషమ్మ, నాగభ్ ఉషణం, సృజనకుమారి, సునీత రాణి, నవీన్ రెడ్డి, కృత్రిమ మేధస్సు, డిజిటల్ అక్షరాస్యత శిక్షణలో 175 ఎమ్మార్పీలు పాల్గొన్నారు.

# పాడి రైతులు గొర్రెల,మేకల పెంపకందారులు అప్రమత్తం

## - పశువైద్యాధికారిని డాక్టర్ ఉషా



**మల్దకల్ ఆగస్టు 13 (జనంసాక్షి)**
రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించినందున పాడిపశులను గొర్రెలు మేకలను లోతట్టు ప్రాంతాల్లో మేపుకు తోలుకెళ్లే రాదని పశు వైద్యాధికారిని డాక్టర్ ఉషా తెలిపారు. పాడి రైతులు గొర్రెల,మేకల పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు,పిడుగులు పడే అవకాశం ఉందని పశువులను వర్షపు పడేటప్పుడు చెట్ల కింద కట్టేయకుం డా పశువుల పాకలలో ఉంచి మేత నీరు అందుబాటులో ఉంచుకోవా లన్నారు. వర్షంలో తడిసిన కరెంటు పోల్లను వైర్ల దగ్గర పశువులను ఉంచితే షాక్ కొట్టే ప్రమాదం ఉన్నందున పశువులను వాటి దూరంగా ఉంచాలన్నారు.భారీ తుఫాన్లు వరదలు సంభవించినప్పుడు రైతులు తమ ప్రాణాలను ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంలో పశు వులను,అలాగే వదిలి వేరే ప్రాంతాలకు వెళ్ళిపోతారు.ఈ సమయంలో అవి వరదనీరు వల్ల ఎటు వెళ్లలేని స్థితిలో ప్రాణాలు కోల్పోతాయన్నారు. ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపోయిన కొన్ని పశు వులు విషపూరితమైన పాములు ఇతర కీటకాల బారిన పడి మరణిస్తుంటాయి. వరదల సమయంలో పశువుల సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె రైతుల సూచించారు.

# నకిలీ ఓట్లకు సహాయపడిన ఎలక్షన్ కమిషన్



## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్ ఆగస్టు 13 జనంసాక్షి**
బీజేపీ ప్రభుత్వంకు ఉద్దేశ్య పూర్వకంగానే నకిలీ ఓట్లకు ఎలక్షన్ కమిషన్ సహాయ పడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఇబ్బందులు వస్తాయి అనుమానంతో బీహార్, మహారాష్ట్ర, హర్యాణ, కర్ణాటక వంటి రాష్ట్రాలలో ఒకే ఇంటి చిరునా మాతో అత్యధిక ఓట్లను నమోదు చేసుకొని 25 ఎంపీ సీట్లకు పైగా గెలుపొందటంలో దోహ దపడింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు సమాద్ మియా, వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాగి అక్షయ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇర్ఫాన్, నాయకులు దాసరాజుల భాస్కర్, జానంపేట నాగరాజు, అబ్దుల్లా, రాంబాబు, చీర్ల రాజేష్, వెంకట్, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ గురుకులంలో దుప్పట్ల పంపిణీ చేసిన ఎస్సై

**నిజాంపేట్ ఆగస్టు 13 (జనం సాక్షి)**
నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మినీ గురుకులం పాఠశాలలో విద్యార్థులకు స్థానిక ఎస్సై దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ కవిత, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ ,సాయి ప్రసాద్ , ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

**పాపన్నపేట,ఆగస్టు 13( జనంసాక్షి):**
భారీ వర్షాల కారణంగా సింగూర్ ప్రాజెక్టు నుండి 11 వ గేటు ద్వారా బుధవారం సాయంత్రం నీటిని దిగువకు విడుదల చేయడంతో పాపన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. వనదుర్గా ప్రాజెక్ట్,మంజీర నది పరివాహక ప్రాంతాల ప్రజలు,మత్స్యకారులు,రైతులు,పశు వుల కాపరు లు జాగ్రత్తగా ఉండాలన్నారు.అధికారుల సూచనలు ప్రజలు పాటించాలని కోరారు.

# పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**మొగుడంపల్లి, ఆగస్టు 13 (జనం సాక్షి):** పోక్సో కేసులో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జయంతి గురువారం తీర్పునిచ్చారు.చిరాగ్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి కథనం మేరకు చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజీవ రాథోడ్ మధులై తండాకు చెందిన వ్యక్తి 2020లో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అసభ్యంగా ప్రవర్తిం చడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు సంగారెడ్డి పోక్సో కోర్టులో విచారణ జరిగి ంది. నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 5ఏళ్ల జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి కె.గణేష్ ఎస్ఐ, ప్రస్తుత ఎస్ఐకె రాజేందర్ రెడ్డి, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ కృష్ణ, కోర్ట్ లైజనింగ్ అధికారి హెడ్.కానిస్టేబుల్ శంకర్, కె.సత్యనారాయణ ఎస్ఐలను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

# మంచి అలవాట్లతో లక్ష్యాలను సాధించాలి

**పాపన్నపేట, ఆగస్టు 13 (జనంసాక్షి) :** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. నశాముక్తలో భాగంగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం మత్తు పదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నా రు. మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాల ను సాధించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు సంతోష్,పోలీసు సిబ్బంది బస్వరాజు,ప్రవీణ్, తదితరులున్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నీటి ఉధృతికి సరళా సాగర్ డ్యామ్ సైఫన్లు తెరుచుకున్న నేపథ్యంలో పరిస్థితులను దగ్గరుండి పరిశీలన
- వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఆత్మకూరు వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్లాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో ఆగస్టు 13 జనంసాక్షి**



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల ప్రజలను అప్రమత్తం చేశారు. బుధవారం వర్షాల నేపథ్యంలో మదనాపురం మండలం పరిధిలోని సరళా సాగర్ ప్రాజెక్టుకు నీటి ఉధృతి పెరిగిన కారణంగా జిల్లా కలెక్టర్ ఎస్పీతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో నీటి మట్టం ఉధృతిని దగ్గరుండి పరిశీలించారు. సరళ సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం గురించి అక్కడే ఉన్న నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 0.49 టీఎంసీల నీరు వచ్చి చేరిందని, రెండు వుడెన్ సైఫన్లు తెరుచుకున్నాయని నీటిపారుదల అధికారులు బదులిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఈ రెండు మూడు రోజులు ఏవైనా కార్యక్రమాలు ఉంటే వాయిదా వేసుకోవాలని సూచించారు. వాగులు కుంటలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా యంత్రాంగమంతా ప్రజలకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్ 08545 - 220351కు కాల్ చేసి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. మదనాపురం మండల పరిధిలోని శంకరంపేట దంతనూరు గ్రామాల మధ్యన ప్రమాదకరంగా ప్రవహిస్తున్న కాజ్ వే ను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాజ్ వేలు, బ్రిడ్జిల గుండా దాటడానికి ఎవరిని అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అనవసరంగా బయటికి రాకుండా సురక్షితంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు కూడా రాబోయే రెండు మూడు రోజులు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. వనపర్తి, కొత్తకోట నుండి ఆత్మకూరు వెళ్లే ప్రయాణికులు రాచాలమీదుగా దేవరకద్ర నుండి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని, మదనాపూర్ మీదుగా ఎవరు వెళ్ళవద్దని సూచించారు. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని జిల్లా యంత్రాంగం పోలీసులు 24 గంటలు అందు బాటులో ఉంటారని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.



### బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు

### కంట్రోల్ రూమ్ నెంబర్ 08455- 276155 : జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య







**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 13( జనం సాక్షి) :** జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీ రాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవా హం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు :** అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155 కు ఫోన్ ద్వారా సమా చారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు.

## రానున్న 48 గంటల్లో అతి భారీ వర్ష సూచన

- ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వండి 9391942254
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 13 ( జనం సాక్షి):**



రేపు 14 తారీకు ఉదయం నుండి 16వ తారీకు ఉదయం వరకు మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధ వారం కలెక్టరేట్ కార్యాలయం నుండి మాట్లాడారు. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశానిర్దేశం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధా లుగా సన్నద్ధం అయి ఉన్నామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.

### భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ నాయక్



**మొగుడంపల్లి, ఆగష్టు 13 (జనం సాక్షి):** వాతావరణ శాఖ రానున్న 72 గంటలు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగుడంపల్లి మండల బీజేపీ సోషల్ మీడియ కన్వీనర్ ప్రకాష్ నాయక్ కోరారు. బుధవారం మొగుడంపల్లి లో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. వాగులు, చెరువులు, కుంటల దగ్గరకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని, విధ్యుత్ స్తంబల వైర్ల దగ్గరకు వెళ్ళారాదని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు అతి జాగ్రత్తగా ఉండాలని కోరారు. పిల్లలు, యువకులు ప్రమాదంగా ఉన్న చెరువుల దగ్గరకు వెళ్లకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### భారీ వర్ష సూచన.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్



**చారకొండ, ఆగష్టు 13 (జనంసాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచనలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, జలాశయాలు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని ఆయన అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని తడిగా ఉన్న కరెంటు పోల్స్, ట్రాన్స్ఫార్మలను తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరూ వెళ్ళవద్దని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ వద్ద జాగ్రత్త వహించాలని, నీళ్లు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్ళరాదని, వాటర్ ఫాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించరాదని తెలిపారు.

### అత్యవసర ఉంటేనే బయటికి రండి : తహసిల్దార్ ఝాన్సీరాణి



**మల్దకల్ ఆగస్టు 13(జనంసాక్షి)** మండల ప్రజలకు వాతావరణ శాఖ సూచన మేరకు రానున్నమూడు రోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశంఉన్నందున ప్రజలుఎవరు కూడా ఇండ్ల నుండి బయటికి రావద్దని తహసిల్దార్ ఝాన్సీరాణి తెలిపారు. తడి చేతులతో కరెంటు స్విచ్ బోర్డులు వైర్లను ముట్టుకోవద్దని కరెంటు స్తంభాలు తాకవద్దని,వాగులు వంకలు వద్ద జాగ్రత్తగా ఉండాలని వర్షాలు పడుతున్న సమయంలో చెట్ల కింద ఉండొద్దని,అత్యవసర పరిస్థితి లో మాత్రం ఉంటేనే బయటికి రావాలని ఆమె అన్నారు.

### భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి



**కంగ్టి ఆగస్టు 13 (జనం సాక్షి) :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంగ్టి సర్కిల్ సీఐ వెంకట్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు పడనట్లు వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ తెలిపారు. వంతెనల పైన,బ్రిడ్జిల పైన,వాగులు ప్రవహించే ప్రవాహంలోనుంచి తొందరపాటుతో దాటడానికి ప్రయత్నించ కూడదని అన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇంటి బయటకి వెళ్ళవద్దని అన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే డయల్ 100 నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలలో వసతులు నిల్, ఫీజులు ఫుల్

**- గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ కు ఫిర్యాదు - బిఆర్ఎస్వి గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 13 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో ఉన్న ప్రైవేటు స్కూల్స్ లలో వసతులు నిల్, ఫీజులు ఫుల్ అని బుధవారము గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ కి ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్వి గద్వాల జిల్లా అధ్యక్షుడు కురువ పల్లయ్య అన్నారు. స్కూల్ ఒక చోట... ఆటలు ఆడించేది ఇంకో చోట అని,గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వభారతి టెక్నో ప్రైవేట్ హైస్కూల్ లో వసతులు లేక విద్యార్థులను బయటకు తీసుకు వచ్చి ఒక ప్రైవేటు స్థలంలో ఆటలాడిస్తున్నారనీ, అదేవిధంగా ఆ స్కూల్లో బాత్రూంలు లేవనీ, ప్లే గ్రౌండ్ లేవని. ఫైర్ సేఫ్టీ లేదనీ,ఇరుకైన తరగతి గదులు,ఉదయం ప్రార్థన చేయించడానికి కూడా స్థలం లేదనీ,అదొక లాడ్జ్ టైపు ఆకారంలో ఆ యజమాని స్కూల్ ను నిర్వహిస్తూ వేల రూపాయలలో ఫీజులను దోపిడి చేస్తూ వ్యాపారం చేస్తున్నారనీ,తక్షణమే ఆ స్కూల్ యొక్క అనుమతులను రద్దు చేయాలనీ,విద్యా చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లకు ప్లేగ్రౌండ్ ఉండాలి కానీ అవి ఏమీ లేకుండానే ప్రైవేట్ స్కూళ్లను నిర్వహిస్తున్నారనీ, నడిగడ్డలో ప్రైవేటు స్కూల్లో ఫీజుల దోపిడీ రోజురోజుకు పెరుగుతూపోతున్నదనీ, వసతులు ఏం లేకున్నా కార్పొరేట్ స్థాయిలో సామాన్య తల్లిదండ్రుల నుంచి రక్త జలగల్లాగా పట్టిపీడిస్తున్నారనీ, తనిఖీలు చేయాల్సిన ఎంఈఓ లు తనిఖీలు చేయడం లేదనీ, డిఇఓ చర్య తీసుకోవడం లేదనీ,నడిగడ్డలో ఫీజులను నియంత్రించే పరిస్థితుల్లో అధికారులు లేరనీ, రోజురోజుకు పెంచుకుంటు పోతున్నారు తప్ప నాణ్యమైన విద్యాను అందించడం లేదనీ,నాసిరకం విద్యాను విద్యార్థులకు అందిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారనీ,కాబట్టి తక్షణమే కలెక్టర్ ఈ స్కూళ్ల పైన తనిఖీ నిర్వహించి మౌలిక సదుపాయాలు, వసతులు లేని వాటిని తక్షణమే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో రేకుల గుడిసె,లాడ్జ్,పసుల కొట్టాల,ఇండ్ల ఆకారాలలో ప్రయివేట్ పాఠశాల ను నిర్వహించడం విద్యా రంగానికే మాయని మచ్చ అని కురువ పల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, యువరాజ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచేందుకు టిఎల్ఎం





**చిలప్ చేడ్, ఆగస్టు 13 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన చిలప్ చెడ్ ప్రథమిక పాఠశాలలో మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎంఎల్ మేళా మండల విద్యాధికారి విఠల్ చేతుల మీదుగ ఘనంగా నిర్వహించారు. ఇందులో మండల విద్యాధికారి శ్రీ విఠల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు ఆసక్తిని రేకెత్తిస్తూ, వినూత్నంగా బోధించడానికి ఉపాధ్యాయులందరూ టిఎల్ఎం వాడాలని, టిఎల్ఎం వాడకం వలన బోధన అర్థవంతంగా, విద్యార్థి కేంద్రీ కృతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలప్ చెడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రమేష్, చండూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణు, మండల ఎంఆర్పిలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాస్టళ్ళల్లో విద్యార్థుల తప్పుడు సంఖ్య

**విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు నమోదు**

**విమర్శలకు తావిస్తున్న వార్డెన్ల వ్యవహారం**

**హాస్టళ్ళల్లో లేని విద్యార్థుల పేర్లు నమోదు**



**నారాయణఖేడ్: ఆగస్టు 13 (జనం సాక్షి)**
ఓవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతుండగా ఖేడ్ నియోజకవర్గంలోని సంక్షేమ వసతిగహాల్లో మాత్రం విద్యార్థుల సంఖ్య పెరుగుతండడం విస్తుగొలుపుతుంది. ఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హాస్టల్ వెల్ఫేయిర్ సమావేశంలో పలువురు వార్డెన్లు, వసతిగహాల ఇన్‌చార్జీలు తప్పుడు సమాచారం ఇచ్చి అప్రూవ్ చేసుకున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అసలు విద్యార్థులు లేకున్నా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థుల పేర్లను నమోదు చేసి హాస్టల్‌లో ఉంటున్నట్లు అప్రూవ్ చేసుకున్నట్లు తెలిసింది. ఇందుకు ఓ అధికారి చాకచక్యంగా వ్యవహరించారనే ఆరోప ణలు వస్తున్నాయి. ఉదాహరణకు పరిశీలిస్తే.. మనూరు ఎస్సీ హాస్టల్‌లో 79మంది విద్యార్థులు రెన్యూవల్ కాగా కొత్తగా 57 ధరఖాస్తులు వచ్చినట్లు చూపారు. నిజాంపేట్‌లో 71రెన్యూవల్ 35 కొత్త ధరఖాస్తులు, కల్హేర్‌లో 56 రెన్యూవల్, 42మంది కొత్తగా చేరారు, తడ్కల్‌లో 45 రెన్యూవల్, 43మంది కొత్త ధరఖాస్తులు, కంగ్టిలో 42 రెన్యూవల్, 47 కొత్త ధరఖాస్తులు, ఖేడ్ బాలికల 101 రెన్యూవల్, 43మంది కొత్తగా, జూకల్ ఆశ్రమ పాఠశాలలో 170 రెన్యూవల్, 77 కొత్త ధరఖాస్తులు ఇలా చూపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగహాలకు సంబంధించి 14 హాస్టళ్ళల్లో చేరిన విద్యార్థులకు సంబంధించి అప్రూవ్ చేసేందుకు అడ్వయిజరీ సమావేశం నిర్వహించారు.

**మీటింగ్ కోసం డబ్బులు వసూలు!**
ఇదిలా ఉండగా క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబంధిచిన అడ్వయిజరీ సమావేశం కాగా ఇందుకు ఎలాంటి ఖర్చులు కాలేదు. కానీ ఓ అధి కారి వార్డెన్ల వద్ద తలా ఇంత అంటూ వసూలు చేశారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ముక్కు పిండి మరీ వసూలు చేశారనే విమర్శలు వస్తున్నా యి. హాస్టళ్ళ నిర్వహణపై తరచూ ఆరోపణలు వస్తుండగా విద్యార్థుల చేరిక నుంచే అక్రమాలు బయట పడడం విమర్శలకు తావిస్తుంది.



# అట్టహాసంగా టిఎల్ఎం మేళ

**పాపన్నపేట, ఆగస్టు 13 (జనంసాక్షి) :** పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళ అట్టహాసంగా మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. మండల పరిధిలోని 50 ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల నుండి సుమారు 128 ఎగ్జిబిట్లు తెచ్చారు. ఇందులో ఎంపికైన వాటిని మెదక్ జిల్లా స్థాయి ఎగ్జిబిట్ల ఎంపిక కార్యక్రమానికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు. ఈసందర్భంగా పాపన్నపేట, కుర్తివాడ,కొత్తపల్లి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాసరావు, రామ్ కిషన్,మహేశ్వరి,దత్తురెడ్డి,వివిధ కమిటీల ఉపాధ్యాయులు పంతులు రాజు,బాలరాజు, మంగ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి చేయూత



**పాపన్నపేట, ఆగస్టు 13 (జనంసాక్షి):**
ఊరికి చేయుత నివ్వాలనే సంకల్పంతో డాక్టర్ మన్నే ఉపేందర్ విద్యార్థుకు వారి ప్రతినిధి పాపన్నపేటకు చెందిన కైలాస రాజేశ్వర్, ఉపాధ్యాయులు జయవర్ధన్, పాపన్నపేట ప్రాథమిక పాఠశాల సిపిఎస్ పూర్వ చైర్మన్ వెంకట లక్ష్మీ దుర్గా గౌడ్ ద్వారా విద్యార్థులకు బూట్లు అందజేశారు. ఇటీవల విద్యార్థులకు బ్యాగ్స్,బుక్స్, పౌచెస్,పెన్నులు, పెన్సిలు సైతం అందజేశారు. డా.ఉపేందర్ పాపన్నపేటలో ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి,జోగిపేటలో డిగ్రీ,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ,పిహెచ్ డీ పూర్తిచేసి అమేరికాలో ప్రస్తుతం శాస్త్రవేత్తగా, ప్రొపెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. మానవాళిని రక్షించేందుకు తయారు చేస్తున్న ఔషదాల తయారీకి ముందు జరిగే పరిశోధ నల్లో కూడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మన ప్రాతంలో సైన్స్ తో పాటు విద్యార్థులు కూడ అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# అస్తవ్యస్తంగా పంచాయతీలు

**అప్పుల్లో కార్యదర్శులు..**
వర్షాకాలంలో గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవు. ప్రతీ నెల విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐలు, పారిశుధ్య కార్మికులకు వేతనాలు, వీధి దీపాల నిర్వహణ తదితర పనుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని పంచాయతీ కార్యదర్శులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు వస్తాయనే ఆశతో కార్యదర్శులు అప్పు లు తీసుకువచ్చి మరీ పనులు చేయిస్తున్నారు. సకాలంలో బిల్లులు మం జూరు కాకపోవడంతో ఇటు బిల్లులు రాక అటు వడ్డీలు పెరిగి అప్పుల పాలవుతున్నారు. మండల పరిషత్తులకు సంబంధించి రెండేళ్ల నుంచి ఎంపీడీవోల వాహనాలకు అద్దె చెల్లింపులు, ఇంటర్నెట్ బిల్లులు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లా పరిషత్‌లో నిల్వ ఉన్న ఫండ్ నుంచి కార్యాలయం నిర్వహణ కొనసాగిస్తుండగా రానున్న రోజుల్లో అది కూడా ప్రశ్నార్థకంగా మారనుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యేలా చొరవ చూపి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.